REGD. NO. A. 40 | విడి ప్రతి 12 నయాపైసలు | 17-1-58 శుక్రవారం

# జమీన్‌రైతు

సంపుటి 30 ; మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ; సంచిక 3

# భూ గరిష్ఠ పరిమితి నిర్ణయం: మంత్రివర్గం చర్చ

## రూ. 4,500 లు నికరాదాయం యిచ్చే భూమి గరిష్ఠ పరిమితి

### తెలంగాణా గరిష్ఠ పరిమితినిగూడా హెచ్చించాలని కొందరికోర్కె

### తర్జన భర్జన లనంతరం చిత్తు శాసనాన్ని తయారు చేయుటకు రివిన్యూ మంత్రి కోరబడ్డారు

### ఫిబ్రవరి సమావేశములో బిల్లు ప్రవేశపెట్టడం ఖాయం

ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసనసభా సమావేశంలో ఎంతో వివాదగ్రస్తమైన భూసంస్కరణల బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టడం ఖాయమే అయినా ఈ బిల్లులో కొన్ని ప్రధానాంశాల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వంతో పేచీ రావచ్చునని తెలుస్తోంది.

ప్రస్తుత ఆంధ్ర కాంగ్రెసు నాయకుల్లోను, శాసనసభ్యుల్లోను భూసంస్కరణల ఆవశ్యకతపైన అంతగా నమ్మకం లేదన్నది బహిరంగరహస్యమే. ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారికికూడా ఏదో అభ్యుదయవాదిన్న ఖ్యాతితో యీనాడీ దశకు వచ్చారు గనుక దాన్ని నిలుపుకోటందుకు పడే తాపత్రయం తప్ప, ప్లానింగ్ కమిషన్ వలె, వ్యవసాయ వ్యవస్థలో సమూలమైన మార్పులు అవసరమని నమ్ముతున్నట్లు (అల్లూరి సత్యం గారు ఏమి చెప్పినప్పటికీ) కనబడలేదు. ఇందుకు ఈ సమస్యపై అప్పుడప్పుడు సంజీవరెడ్డి గారు చేసిన ప్రకటనలే సాక్షి. ప్రదేశ కాం

**హైదరాబాదు లేఖ**

*** మా విలేకరి ***

గ్రెసులోను, శాసనసభా పార్టీలోను, చివరికి మంత్రివర్గంలోను ఎన్నో తర్జనభర్జనలనంతరం చిత్తుశాసనాలు తయారుచేయడానికి రెవిన్యూ మంత్రిని కోరారు. మంత్రివర్గం అంతిమనిర్ణయం ఇంతవరకు తీసుకోనట పోయినప్పటికి రైతుకు వుండవలసిన గరిష్ఠపరిమితి కమతాల గూర్చి వెలువడిన వార్తలు ఇప్పటివరకు నిజమనిపిస్తున్నది. భవిష్యత్తులో సేకరించే కమతాలకే పరిమితులు నిర్ణయించాలి కాని ఇప్పటి కమతాలకు కాదన్న వాదనను ప్రభుత్వం మొత్తానికి తిరస్కరించింది. అయితే పార్టీలో అందరినీ సంతృప్తిపరచే నిమిత్తం కమతాలను సంవత్సరానికి రు. 4,500 నికరమైన ఆదాయం ఇచ్చే మేరకు పరిమిత పరచాలని ఆంధ్ర ప్రభుత్వం వాంఛిస్తోంది. ఇంతేకాదు ప్రస్తుతం తెలంగాణాలో అమల్లోవున్న గరిష్ఠపరిమితి రు. 3,600 లను కూడా హెచ్చించి అక్కడకూడా రు. 4,500 వరకు పరిమితిని నిర్ణయించాలనికూడా ముఖ్యులైనవారు అభిలషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు ప్రతిపాదనలు ప్లానింగ్ కమిషన్‌కు కాని, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి కాని అంగీకారయోగ్యం కాకపోవచ్చును. రు. 4,500 పరిమితి ప్లానింగ్ కమిషన్ సూచించిన దానికన్న చాలా ఎక్కువ. రు. 3,600 లకు మించి ఆదాయం ఇచ్చే కమతాలు ఉండకూడదనే వారి అభిప్రాయం. ఇటీవల మన మంత్రులు ఢిల్లీ వెళ్లినపుడు ప్లానింగ్ మంత్రి గుల్జారీలాల్ నందా ఈ విషయాన్ని వారిదృష్టికి తెచ్చారని తెలుస్తోంది.

*

ద్వితీయపంచవర్ష ప్రణాళిక క్రింద తృతీయ సంవత్సరంలో చేయవలసిన ఖర్చు పరిమాణాన్ని నిర్ణయించుకునేటందుకు ఢిల్లీ వెళ్లి వచ్చిన రాష్ట్రప్రభుత్వోద్యోగి "కేంద్రంలో ఆంధ్ర నాయకులకు పలుకుబడి లేమి చేత, భారీ పరిశ్రమలు కాని మధ్య తరగతి పరిశ్రమలు కాని, ప్రభుత్వ రంగంలో నెలకొనడం లేదు" అన్నారు. మనం ప్రధానంగా కోరినవి, ఆశించినవి [illegible] ధనలో చాలాగు[illegible]



సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమింపబడిన, ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారు



ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడిన శ్రీ పలగాని చంద్రారెడ్డిగారు

పెట్టుబడి అవసరమైన కాగితం మిల్లు, రెండు పది రూ 15 కోట్లు పెట్టుబడితో కొత్తగూడెం దగ్గర ఎరువుల ఫ్యాక్టరీ. మొదటిదాని విషయంలోనేమో ఇప్పుడే ఏమీ చెప్పలేమని కేంద్రప్రభుత్వం వారన్నారు. రెండోదాని విషయంలోనేమో, ప్రభుత్వ పెట్టుబడి ఇందుకేమీ లభించదు. ఎవరైనా ప్రైవేటు పెట్టుబడిదార్లు ముందుకువస్తే స్థాపించుకోవచ్చునండి అని చెప్పారు. భారతదేశ వ్యవసాయోత్పత్తిలో చాలాభాగం, ఆంధ్రప్రదేశలో పండుతుంది. పైగా ఇక్కడ ప్రాజెక్టుల పని ఎంతో వేగంతో జరిగిపోతున్నదని కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలుసు. దీనికితోడు ఎరువులు

—కొరవ 4 పేజీలో

నిర్మల స్పెషల్
కాఫీపొడి
వక్కపొడి
పచ్చివి - వేయించినవి - కాఫీగింజలు
అమ్మబడును
నిర్మల కాఫీవర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు

# శివారెడ్డి పద్యాలు

### ఉత్పత్తిదారుల మహాసభ

ఊళ్ళూళ్ళనుండి యుత్పత్తిదార్లొచ్చి
నారు, దుగ్గిరాల నాటి సభకు
పెద్దు, గొప్ప వక్త యీ యాంధ్రదేశంలా
యంతివాడు లేడు యని ప్రతీతి.

మట్టి రైతుపద్ద మార్తాండు చందాన
దెబ్బదిన్న వారు దెబ్బలట్లు
పాదతాడనమున పైకొన్న నాగేంద్రు
తీరుదోచె మంత్రి తిమ్మారెడ్డి.

మంత్రి తిమ్మారెడ్డి మన రైతులోకాన్ని
గూర్చి గంటలాడి గ్రుక్కదిప్ప
కుండ లెక్చరిచ్చె, కొంపదెంచి వాదండి
చెవినిబడ్డదేదొ చెప్తె తప్పు?

పరమార్థ్యమునందు యెదవుల్లొ విహరించు
మృగములకును కడకు ఖగములకును
పచ్చిబావనోడు ఖాఖాచ యీ రైతు!
పద్దిలేది పట్టు పట్టెముద్దు!

అన్నదాత రైతు ఐశ్వర్యమే రైతు,
రైతు లోకమునకు రక్షకుండు.
రైతు లేకపోతె రాజ్యమ్మె పెడిపోద్ది
యైన రైతు పెవడు యనుకు లేది!

ఈతలోకగోసి పున్నోళ్ళ్ని. భూముల్ని
పంచిపెడితె, పైన పన్నులేస్తె
ధరలు మట్టగిస్తె ధాన్యమ్ము పండించె
దాతయెవరు? కరువు దప్పదండి!

క్రిందినుంచిపైకి పందేహమక్కర్లె
కాంగిరేసువారు కాదటవమ్మ
కమ్యునిస్టు పార్టీ కథజాడలో లేదు!
అడిగేవాడు లేడి హైకమెండ్ని.

### బృందావనము హోటలు

దారు, మెంతిపులుసు, పాంబారు, తిన్నన్ని
యుప్పుడాలు, పప్పు, యావగాయ
పదియణాలు రేటు, ప్రతినిత్య మెల్లొచ్చు
యప్పు చేరమైతె! యడగిమాస్తె!

### విడవలూరు గోరి

విడవలూరుగాత్రిని విపయమ్ము విన్నార!
ఊరిముందుగోర్డు కత్తిరంగ
గోరిమీద కత్తిగొడవల్లు మెంలదాయి
మనిపిపోయిన పార్టీమచ్చలోల.

మాస్కు జండదచ్చి మన పిచ్చి కామ్రేడ్లు
నాటివారు వల్లకాటిపైన
పచ్చినోళ్ళమీద స్థాపించవలసింది!
యిండియాలో స్థానమెక్కడుంది!

### కాకు సుందరయ్య

కాకు సుందరయ్య కాలేపిపోయినావ!
కొత్తన్నవాడు, కాంగ్రెసోడు
కానివారి లెవరు కనిపించలేదేమి
ముందు వెనుకల్లి? మృత్యుదేవ్త!

### గుడివాడ సభ

గుడివాడప సభ రిమ్మని
పద చేసిరి పొట్టకార్దు పగవాళ్ళవలె,
నదవద్దు దగ్గరైతే
కదలక చిన్నబుచ్చు లేక కదిలేదట్టా!

---

## మనదేశం
(కి.వపేజీతరువ)

న, నిరాయుధీకరణ, అణుబాంబుల పాటవ పరీక్షల నిషేధం ఆవశ్యకతలను పునరుద్ఘాటించారు. కెక్ ప్రధాని యిండియాకు తగు సహాయం చేయగలవని ప్రకటించడం హర్షించ తగిన విషయం.

డాక్టర్ సోకర్నో, పండిట్ నెహ్రూ, హెరాల్డు మాక్మిలన్‌లు, పశ్చిమ ఇరియన్ సమస్యపై కొనసాగించిన సంప్రదింపుల ఫలితంగా, ఇండోనీషియా నెదర్లాండ్సు ప్రభుత్వాలమధ్య రాయబారాలకు అనుకూల వాతావరణం ఏర్పడడం మరింత సంతోషించ దగిన విషయం.

గత నూటయాభై సంవత్సరాలుగా బ్రిటిష్ ప్రధాని భారతదేశానికి వచ్చియుండలేదు. కాబట్టి మాక్మిలన్ భారతదేశ సందర్శనం ఒక చారిత్రాత్మక సంఘటన. కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశంలో శ్రీ నెహ్రూ, మాక్మిలన్‌లు ప్రపంచ సమస్యలపై యింతకుపూర్వమే సంప్రదింపులు జరిపారు కాబట్టి, బ్రిటిష్ ప్రధాని ప్రస్తుత పర్యటనకు ఎక్కువ రాజకీయ ప్రాధాన్యం లేదుగాని గత పదేండ్లుగా భారతదేశం సాధించిన విజయాలను మాక్మిలన్ ప్రత్యక్షంగా చూడగల అవకాశం కలిగింది. ఇందువలన మున్ముందు బ్రిటన్ నుంచి ఎక్కువ ఆర్థిక సహాయం లభించడానికి దోహదమేర్పడింది.

## మద్రాస్‌గవర్నర్ శ్రీ మేధీ

అస్సాం మాజీ ముఖ్యమంత్రి శ్రీ విష్ణురాం మేధీని మద్రాసుగవర్నర్ గా కేంద్రప్రభుత్వం నియమించడం ఆశ్చర్యకరమైన విషయం కాదు. మాజీ ముఖ్యమంత్రులు కుమారస్వామి రాజా, హరేకృష్ణ మెహతాబ్, భీమసేన సాచార్ గారలను గవర్నర్లుగా నియమించడం జరిగింది. కాబట్టి శ్రీ మేధీ నియామకం సాంప్రదాయ విరుద్ధం కాదు. పదవీవిరమణ చేసిన ముఖ్యమంత్రులు, మంచి గవర్నరులు కాగలరనే విశ్వాసం కేంద్రంలో ప్రబలంగా వున్నట్టున్నది. శ్రీ విష్ణురాం మేధీ కాంగ్రెసువాది. అస్సాం కాంగ్రెసు అధ్యక్షుడుగా, అస్సాం ముఖ్యమంత్రిగా, ప్రశంసనీయమైన కృషి, సేవ చేశారు. కాని నాగజాతి విషయంలో మాత్రం సామరస్యాన్ని సాధించలేకపోయారనే అపకీర్తికి గురిఅయ్యారు. సాధారణంగా తమ గవర్నర్ నియామకంలో మద్రాస్ ప్రభుత్వానికి ప్రమేయం వుండేదట. కాని శ్రీ మేధీ విషయంలో అట్లా జరిగినట్లు కనుపించదు. శ్రీ మేధీ మద్రాసు రాజకీయాలను ఎట్లా సద్దుబాటు చేయగలడో మున్ముందు చేచిమాద్దాం.

---

## పంచాంగం
నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### శుక్రాస్తమయం

జనవరి 23 తేదీ పశ్చిమదిశ శుక్రాస్తమయం. ఫిబ్రవరి 2 తేది ప్రాగ్దిశ ఉదయం.

### శని చలనం

ఫిబ్రవరి 17 తేదీ శని ధనుర్రాశి ప్రవేశం.

### జనవరి తిధులు

| | | | |
|---|---|---|---|
| 18. శని | చతుర్దశి | రా. 2–24 | గంll వ |
| 19. ఆది | అమావాశ్య | రా. 2–54 | ,, |
| 20. సోమ | మా.శు.పాడ్యమి | రా. 2–54 | ,, |
| 21. మంగళ | విదియ | తె. 5–14 | ,, |
| 22. బుధ | తదియ పూర్తి. | | |
| 23. గురు | తదియ | ఉ. 6–57 | ,, |
| 24. శుక్ర | చవితి | ఉ. 8–49 | ,, |




Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170. Thipparajuvari St. Nellore.